# సబ్జెక్టు ఫోరమ్స్ మరియు ఆన్‌లైన్ ఫోరమ్స్

మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఉపాధ్యాయులు, విషయ నిపుణులతో ఏర్పాటు చేయబడి విషయవారీ కార్యశాలలు, మేళాలు, బోధనాభ్యసన సామగ్రిని తయారు చేయడం ద్వారా బోధనా రంగంలో అభివృద్ధిని సాధించేందుకు గాను ఇవి ఉపయోగపడతాయి. దీనిని అనుసరించే రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్ గణితఫోరమ్ - కామ్ ఏర్పడింది. ఈ సబ్జెక్టు ఫోరాలు నల్గొండ జిల్లాలో ముఖ్యంగా సూర్యాపేట డివిజన్‌లోని క్రియాశీలకంగా ఉండి విషయం వారీ కార్యశాలలు, బోధనాభ్యసన సామాగ్రి తయారు మేళాలు నిర్వహించబడుతున్నాయి.

- విషయవారీగా సబ్జెక్టు ఫోరాలు వివిధ స్థాయిల్లో ఏర్పడుతాయి.
- విషయం వారీ లక్ష్యాల ఆధారంగా సబ్జెక్టు ఫోరాల కార్యక్రమాలు ఉంటాయి.
- విషయవారీ బోధనాభ్యసన ప్రక్రియల్లో మార్పులకై శిక్షణలు, సెమినార్లు, గోష్టులు, చిట్టి పరిశోధనలు, ప్రాజెక్టు పనులు, అనుభవాలను క్రోడీకరించడం క్షేత్రపర్యటనలను నిర్వహిస్తారు.
- బోధనాభ్యసన ప్రక్రియలను అవసరమైన సామాగ్రిని రూపొందించడం, ప్రదర్శించడం, మేళాలు / ఫెయిర్‌లు నిర్వహించడం.
- విషయవారీ లక్ష్యాల ఆధారంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం ఉదా॥ ముఖ్యమైన దినోత్సవాలు, సృజనోత్సవం, భాషోత్సవం, సామాజిక ఉత్సవాలను నిర్వహించడం.
- విషయం వారీ ఫోరం సభ్యులు వివిధ స్థాయిల్లో వార్షిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి దాని ఆధారంగా కార్యక్రమాలను చేపడుతారు.

ఈ విద్యా సం॥లో అన్ని స్థాయిలలో అన్ని విషయాలలో అనగా స్కూల్ కాంప్లెక్స్, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఏర్పడాలి.

- వివిధ స్థాయిల్లో విషయవారీ ఫోరం కన్వీనర్‌ను నియమించడం ద్వారా వీటిని నిర్వహించాలి.
- ఆంధ్రప్రదేశ్ గణితఫోరమ్ కామ్ మాదిరిగా మిగిలిన విషయాలలో ఆన్‌లైన్ ఫోరమ్స్ ఏర్పాటు ద్వారా విద్యావిషయక అంశాలు, ఆలోచనలు, అభిప్రాయాలను ఒకరికొకరు పంచుకోవడం ద్వారా సబ్జక్టుఫోరాలు బలోపేతం కావాలి.
- సబ్జెక్టుఫోరాలు వేదికగా విషయంవారీ భావనలు, బోధనా వ్యూహాలు, బోధనాభ్యసన సామాగ్రి తయారు - వినియోగం, సృజనాత్మక అంశాలు, కార్యశాలలు, విద్యా వ్యాసాలు, పరిశోధనలకు సంబంధించిన అంశాలపై స్కూల్ కాంప్లెక్స్, మండల, జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులకు తగు శిక్షణ - అవగాహన కల్పించడం జరగాలి.
- స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు, అకడమిక్ మానిటరింగ్ అధికారి మరియు రాష్ట్ర స్థాయి నిపుణులు వారి స్థాయిల్లో సబ్జెక్టు ఫోరాలకు తగు సహకారం అందించడం, సమీక్షించడం చేస్తారు.
- ప్రతి రెండు నెలలకొకసారి సబ్జెక్టుఫోరమ్ కన్వీనర్స్‌తో స్కూల్ కాంప్లెక్స్ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో సమీక్ష నిర్వహించబడుతుంది.